సుఫల www.aksharamtelugudaily.com

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం 22, జూన్ 2024 పేజీలు : 4



- “హార్ట్ స్టోక్ “ పరీక్షలకు పరికరాలు ఉన్నా వైద్యుల నియామకం సున్నా
- ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా “2డి ఎకో” పరికరాలు
- అన్ని హంగులతో రేడియాలజీ హబ్ నిర్మాణం...
- కార్డియాలజిస్ట్ లేక 15 నెలలుగా 2డి ఎకో విభాగం ఖాళీ
- కార్డియాలజిస్ట్ ను నియమించడంలో సంబంధిత శాఖ విఫలం
- గుండె సంబంధిత వ్యాధులతో సతమతమవుతున్న ప్రజలు
- జిల్లా కలెక్టర్ ,స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరుతున్న ప్రజలు

# నిరుపయోగంగా రేడియాలజీ హబ్

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** ప్రజాస్వామిక వ్యవస్థలో నిరూ పేదలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు అనుసంధానంగా పూర్తిగా ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ‘టి’ హబ్ ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన వైద్యం అందించేందుకు పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా సేవలు కూడా అందించింది. గతంలో **మిగతా2 లో..**



# విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో..

అధికారులు, సిబ్బంది తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవస్థపై గట్టి నమ్మకం ఉన్నట్లు, అందరు అధికారులు బాధ్యతాయుతంగా తమ తమ విధుల నిర్వహణ చేయాలన్నారు. పరిపాలనలో భాగంగా పథకాల అమలు, లబ్ది చిట్టచివరి లబ్దిదారునికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫైళ్ల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్ మెంట్ పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు హెల్త్ క్యాంపు నిర్వహించి, అందరి హెల్త్ ప్రొఫైల్ సేకరించనున్నట్లు, ఇందుపై పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యం ఎంతో ప్రధానమైనదని, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ, విధుల నిర్వహణ చేయాలన్నారు. కార్యాలయాల సముదాయంలో డైనింగ్ హాల్, టాయిలెట్స్, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వందశాతం ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా కార్యాలయాల నిర్వహణ చేపట్టాలన్నారు. జిల్లా అధికారులను సమస్యల గురించి అడిగి, కావాల్సిన సామాగ్రి, చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులను పరిచయం చేసుకున్నారు. అధికారులు, సిబ్బంది కలెక్టర్ కి అభినందనలు తెలిపారు.

- ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)



2లో..

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- కోనరావుపేట పీహెచ్ సీ తనిఖీ

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):** రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీలోని మందులు అందజేసే గది, పరీక్షలు చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్ ను పరిశీలించి, రోజూ ఎందరు రోగులు వస్తున్నారని, సీజనల్ వ్యాధుల కేసులపై ఆరా తీశారు. అనంతరం దవాఖాన ఆవరణను పరిశీలించి, మెడికల్ ఆఫీసర్ కు పలు సూచనలు చేశారు.

# విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

## ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్



**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరి ఖని చౌరస్తాను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్., (ఐజి) , అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు తో కలిసి సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది **మిగతా2 లో..**

# మియాపూర్‌లో ఇండ్ల స్థలాల కోసం రోడ్డెక్కిన మహిళలు

## శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి

**శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి :** మియాపూర్ దీప్తి శ్రీనగర్ పరిధిలో ప్రభుత్వ భూమిలో గుడిసెల పరంపర కొన్ని రోజుల నుండి మియాపూర్ సర్వే నంబర్ 100, 101లలో వందలాది మంది మహిళలు నగరం నలుమూలల నుంచి మియాపూర్ చేరుకొని గుడిసెలు వేసుకొని ఇండ్ల స్థలాల కోసం విశ్వప్రయత్నం చేస్తున్న విషయం విదితమే. అయితే ఇటు హెచ్ఎండీఏ , అటు పోలీసులు మహిళల ప్రయత్నాల్ని అడుగడుగునా వమ్ముచేస్తూనే అన్నారు. అంతటితో ఆగకుండా కేసులు బనాయించినా మహిళలు మాత్రం అక్కడినుంచి ససేమిరా అంటుండంతో గత 15 రోజులుగా హెచ్ఎండిఏ , మియాపూర్ పోలీసులకు సవాలుగా మారింది. తాజాగా శుక్రవారం తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ **మిగతా2 లో..**



# నిరుపయోగంగా రేడియోలజీ హబ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వ్యాధులకు తగిన వైద్య సదుపాయాలు లేక ప్రజలకు ప్రభుత్వ వైద్యం పై నమ్మకం లేకుండా పోయేది.. ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం కోసం నిరు పేద ప్రజలు తమ ఆస్తులను సైతం అమ్ముకుని మరింత నిరుపేదలుగా మారేవారు. తెలంగాణ వచ్చిన తర్వాత మాజీ సీఎం కెసిఆర్ ,మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రజారోగ్యం మీద దృష్టి సారించి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ప్రతి జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించి సరైన వైద్యం అందించేందుకు తెలంగాణ టి.హబ్ ను ఏర్పాటు చేశారు.





**కార్డియాలజిస్ట్ లేక గత 15 నెలలుగా మూలన పడిన 2డి ఎకో పరికరాలు**

మెరుగైన రోగ నిర్ధారణ పరీక్షల కోసం నేషనల్ హెల్త్ మిషన్ కింద రేడియాలజీ హబ్ (హార్ట్ స్ట్రోక్) పరీక్ష కేంద్రం ను స్థానిక 35వ వార్డు కూలిలైన్ స్కూల్ రోడ్డు నందు అప్పటి ప్రభుత్వం సుమారు 100 లక్షల వ్యయంతో అన్ని హంగులతో , అన్ని రకాల పరికరాలు సమకూర్చి అప్పటి ఎమ్మెల్యే మరియు గత కలెక్టర్ ఆర్భాటంగా ప్రారంభించి నేటికి సుమారు 15 నెలలు అవుతోంది. ప్రారంభం నాటి నుంచి రేడియాలజీ హబ్ కు వేసిన తాళం నేటికి తెరుచుకోలేదు. అప్పటి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరిస్తూ రేడియాలజీ హబ్ ప్రభుత్వ ఆసుపత్రికి దూరంగా ఉండడం వల్ల నిరుపయోగంగా ఉందని ,అంత దూరం రోగులను తరలించడం ఇబ్బందిగా మారిందని ,అందుకే రేడియాలజీ హబ్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో నే మార్చడం జరిగిందని వివరించారు. కానీ హార్ట్ స్ట్రోక్ మోడల్ గా ప్రారంభించుకున్న రేడియాలజీ విభాగం లో నేటికి 2డి ఎకో పరీక్షలు చేసేందుకు గుండె వైద్య నిపుణులు (కార్డియాలజిస్ట్) నియామకం లేక ఇప్పటికీ 2డి ఎకో పరీక్షలు నిర్వహించే పరికరాలు నిరుపయోగంగా పడిఉన్నాయి ,2డి ఎకో పరీక్షలకు ఇంకా ప్రయివేటు పరీక్ష కేంద్రాలకు వెళ్లాల్సి రావడం తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ రేడియాలజీ హబ్ లో ఐదు రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారు 2డీ-ఎకో, అల్ట్రాసౌండ్, ఈసీజీ, మమోగ్రామ్, ఎక్స్-రే పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ప్రయివేటు ల్యాబ్ లో చేపించు కోవాలంటే వేల రూపాయలు వెచ్చించాల్సి రావడం వల్ల కొంత మంది నిరుపేదలు 2డి ఎకో పరీక్షలు చేపించు కోలేక గుండె సంభందిత వ్యాధులతో సతమతమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యులు , సంబంధిత అధికారులు చొరవ తీసుకుని 2డి ఎకో వైద్య పరీక్షలు చేసేందుకు గుండె వైద్య నిపుణులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈడీడీ రిజిష్టర్ ను పరిశీలించారు. ఈ నెలలో ఇప్పటివరకు 24 మంది డెలివరీ అయ్యారని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కు తెలిపారు. అవసరమైన మందులు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అన్ని



రకాల రక్త పరీక్షలు చేస్తూ, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ డా.వేణు మాధవ్, తహసీల్దార్ విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**వైద్య కళాశాల సందర్శన..**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రెండో బైపాస్ రహదారి సమీపంలో ఉన్న జిల్లా వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబ్ లు, లెక్చర్ హాల్ లు పరిశీలించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, బోధిస్తున్న అధ్యాపకుల వివరాలను కళాశాల ప్రిన్సిపల్ డా. చంద్రశేఖర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- యోగ కొందరిది కాదు.. అందరిది
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం/ తల్లాడ జూన్ 21( అక్షరంన్యూస్):** యోగ కొందరిది కాదని.. ఇది అందరిదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. యోగ ఒక కులం, మతం, వర్గం, భాషకు సంబంధించింది కాదని ఎన్నో ఏళ్ల నుంచి తరతరాలుగా వస్తుందని పెద్దలు ఇచ్చిన ఆస్తిగా యోగాను కలెక్టర్ అభివర్ణించారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, శుక్రవారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం లో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖలు సంయుక్త ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యోగ సాధకులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకమైన శ్రమ ఒక్కటే సరిపోదని, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆందోళనలు మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా ఆసనములు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏ సమస్యకైనా పరిష్కరించే ధైర్యం యోగ మాత్రమే అన్నారు. వివిధ రకాల వ్యాయామాలతో మానసిక దృఢత్వాన్ని పొందుతామని తద్వారా పూర్తి ఆరోగ్యంగా జీవిస్తామన్నారు. సమయం కుదరడం లేదని అంటుంటారని పరిస్థితిని బట్టి ఒకటి, రెండు నిమిషాలు కూడా యోగ చేయవచ్చన్నారు. ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతత పొంది శరీర దృఢత్వం రావాలంటే యోగ తప్పనిసరి అన్నారు. 2024 సంవత్సరానికి అంతర్జాతీయ యోగా దినోత్సవమును యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ గా చెప్పడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు ఈరోజు నుండి తప్పకుండా ఎంతో కొంత సమయం యోగా కోసం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి సునీల్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, డా. రాంచందర్ రావు, డాక్టర్ రవికుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కలెక్టర్, భవన సముదాయం అంతా కలియతిరిగి, కార్యాలయాలను పరిశీలించారు. సంక్షేమ అధికారి కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భవన సముదాయంలో బ్యాంకు, ఏటీఎం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అవసరాలను బట్టి కార్యాలయాల మార్పులు చేయాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అడ్డాలో బొగ్గు గనులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ హెచ్ ఎం ఎస్ యూనియన్ నాయకులు శుక్రవారం ఆర్జి-3 డివిజన్ లోని ఏఎల్పి గని పై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ బండారి క్రాంతి కిరణ్, సెంట్రల్ కమిటీ మెంబర్ అశోక్, ఫిట్ సెక్రటరీ రంజిత్ కుమార్, షిఫ్ట్ ఆర్గనైజర్ శ్రీకాంత్, ట్రెజరర్ శాంతి స్వరూప్, మహేందర్, రవి, శ్రీకాంత్, మారుతి, శేఖర్ షంషేర్ ఖాన్ బీరయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఇండ్ల స్థలాల కోసం రోడ్డెక్కిన మహిళలు

(మొదటి పేజీ తరువాయి)






వందలాది మహిళలు శేరిలింగం పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. తమకు ఇళ్ళ స్థలాలను కేటాయించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మియాపూర్ సర్వే నెంబర్ 100, 101లలో ఉన్న హెచ్ ఎండీఏ పరిధిలోని భూముల్లో గుడిసెలు వేసుకునేందుకు గత కొద్దిరోజులుగా మహిళలు ప్రయత్నిస్తున్న విషయం విదితమే. అయితే హెచ్ఎండీఏ అధికారులు మాత్రం ఎక్కడికక్కడే అడ్డుకోవడంతో నిత్యం రసాభాసగా మారింది. మళ్ళీ గురువారం సాయంత్రం ఒకేసారి వందలాది మంది అక్కడకు చేరుకొని గుడిసెలు వేసేందుకు రావడంతో పోలీసులు వారిని పంపించివేశారు. అయితే పోలీసులు వెళ్లిన. తర్వాత రాత్రి మళ్ళీ గుడిసెలు వేస్తారు. శుక్రవారం ఉదయం అక్కడికి చేరుకున్న పోలీసులు వాటిని తొలగించడంతో మహిళలు దీప్తిశ్రీనగర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం మండల కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సంగీత మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న పెద్ద గద్దలను వదిలేసి, కనీస గూడు లేక ఇబ్బందులు పడుతున్న పేదలను అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిందని చెబుతున్నా ఈ సర్కార్ లో కూడా పేదలకు అన్యాయమే జరుగుతుందని ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మియాపూర్ సర్వే నెంబర్ 100, 101లలో ఇప్పటికే పెద్ద ఎత్తున కబ్జాలు జరిగాయని, అయినా ఇన్నాళ్లు కళ్లుమూసుకున్న అధికారులు పేదలు గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)



మరియు లాండ్ ఆర్డర్ పోలీసు వారికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను చేయాలని సూచించారు. రోజు ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ, వారితో మమేకం కావాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ సమయంలో రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు, అనుమానితులను గుర్తించి విచారించాలని సూచించారు.

## సరస్వతీ శిశు మందిర్‌లలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 21 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు మరియు ఆచార్యులు మాతాజీలు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం మొదలైన యోగ ప్రక్రియలను సాధన చేసారు.కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారస్తులు కొమురవెల్లి శ్రీనివాస్, మాట్లాడుతూ యోగా ను మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, వ్యక్తి మానసిక,శారీరక సంపూర్ణ ఆరోగ్యం కి యోగా ఎంతగానో దోహదపడుతుందని అందుకే ప్రతిరోజు యోగ సాధన చేయాలని తెలుపుతూ,2014 కంటే ముందు యోగా గురించి ప్రపంచం లో ఎక్కువ గా తెలియదని, నరేంద్ర మోడీ ప్రధాని అయిన తరువాత వారి ద్వారా ప్రపంచ దేశాల కు యోగా పరిచయం అయిందని, ఐక్యరాజ్యసమితి లో ప్రధాని మోడీ యోగా విశిష్టత గురించి వివరించగా, యోగా ఆవశ్యకత ని గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని , 190 దేశాల్లో యోగా దినోత్సవం జరుగుతుందని, ఇది భారతీయులుగా మనందరికీ గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ శిశు మందిర్ లో చదువుతున్న విద్యార్థులకు యోగా డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

**- ఐక్య విద్యార్థి సంఘాలు**




**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్ /జూన్ 21 అక్షరం న్యూస్:** నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఐక్య విద్యార్థి సంఘాలు స్పష్టం చేశారు. పరీక్షను సజావుగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ విఫలమైందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షులు జయ్యారపు అఖిల్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల ఫలితాల రోజు రిజల్ట్ ఇస్తే ఎవరు పట్టించుకోరని అదే రోజు నీట్ ఫలితాలు ఇచ్చినట్లు ఆరోపించారు. బీజేపీ పాలితరాష్ట్రాలోనే పేపర్ లీకేజీ జరిగిన్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. బీహార్, గుజరాత్,హర్యాణలో పేపర్ లీకేజీ జరిగిందని ఆధారాలతో సహా బయటికి వచ్చాయన్నారు. అరెస్ట్ చేసిన వారిలో కొందరు స్పష్టంగా రూ.30 లక్షలకు అమ్మినట్లు చెప్పడాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పలు డిమాండ్లు చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తోటి ఎంక్వయిరీ జరిపించాలన్నారు. నీట్ పరీక్షను రద్దు చేయలని, నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలన్నారు.నీట్ పరీక్ష నిర్వహించడంలో ఎన్టీఏ విఫలమైందని, దాన్ని బ్యాన్ చేయాలన్నారు. నీట్ విద్యార్థులకు,అ పిల్లల తల్లితండ్రులకు కేంద్రప్రభుత్వం,మోడీ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ. ఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్, ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి,ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్,పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి గుర్రం అజయ్, ఎన్. ఎస్.యూ. ఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, నాయకులు ఇమ్మడి రంజిత్ , దూపటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులను వేలం వేయడాన్ని నిరసిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి నాయకుల ధర్నా





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల మీద జీఎం కార్యాలయాల ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి జీఎం లకు మెమోరడం అందజేయడం జరిగింది.. సింగరేణిలో బొగ్గు బ్లాక్ లను కనుగొనడానికి ఎక్స్ప్లోరేషన్కు వేలకోట్ల రూపాయలు సింగరేణి యాజమాన్యం ఖర్చు చేసి బొగ్గు గనులను కనుగొంటే కేంద్ర ప్రభుత్వము సింగరేణికి కటాయించకుండా వేలం వేయడాన్ని రద్దు చేయాలని, కార్మికుల భవిష్యత్తును కాలరాస్తుందని తక్షణమే బొగ్గు గనులను వేలం వేయడాన్ని విరమించుకోవాలని ఏఐటీయూసీ పక్షన వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవీ రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి, డిటి రావు, గంగాధర్, వెంకట్ స్వామి, సంపత్, కుమార్, నరేష్, కెవిఎన్ రెడ్డి, బి శ్రీనివాస్, నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# బస్తీలలో మౌలిక సదుపాయాలకు కృషి..

**- నానక్ రామ్ గూడా లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట**









**శేరిలింగంపల్లి జూన్ 21 అక్షరం ప్రతినిధి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నానక్ రామ్ గూడా లో ప్రజా సమస్యలపై నిర్వహించిన బస్తీబాట లో గచ్చిబౌలి కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. అనంతరం బస్తీలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి అని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. బస్తీ బాట లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి. బస్తీ బాట తో చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి పేర్కొన్నారు. మూడున్నర సంవత్సరాలు వ్యవధిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యాకమాలు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతూ పని చేస్తానని వారు అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఎక్కడ కూడా సమయాన్ని వృధా చేయకుండా గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం కోసం శ్రమిస్తూ ఉంటానని వారు తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సీనియర్ నాయకులు శివ సింగ్ ,మీన్ లాల్ సింగ్, కైలాష్ సింగ్,సంతోష్ సింగ్,మల్లేష్, జితేందర్, ప్రకాష్ సింగ్, అనంత్ రెడ్డి లల్లూ సింగ్ రమేష్ మాధవ రెడ్డి,జితేందర్ సింగ్, కవిత భాయి, బాబులు సింగ్, దేవరకొండ గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉమేశ్వర్ గౌడ్, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, నానక్ రామ్ గూడా కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

**- యూనియన్ అధ్యక్షులుగా మాట్ల హరికుమార్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 21(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో జర్నలిస్టు యూనియన్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు మాడుగుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల జర్నలిస్ట్ యూనియన్ ఎన్నికలు జరిగాయి. జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులుగా మాట్ల హరికుమార్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి చరణ్ రాజ్,కోశాధికారిగా కనకం వెంకటేష్,గౌరవ సలహాదారుగా ఎమ్ ఎస్ షరీఫ్,సహాయ కార్యదర్శిగా కడారి బాబు, మీడియా కన్వీనర్ గా నాగిళ్ల రజినీకాంత్, కార్యనిర్వాహక సభ్యులుగా ఆళ్ల కొండ వెంకటేశ్వర్లు, గౌడ చంద్ర బాబు, బొల్లంపల్లి రాజు, గొర్రె కుమార్ స్వామి, బుగ్గ సుధీర్, ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా నియామకమైన హరికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ హక్కులు, సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధమన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కొత్త పాలసీని తీసుకువచ్చే అంశంపై జర్నలిస్టులకు వివరించారు. కొత్త పాలసీతో వర్కింగ్ జర్నలిస్టులందరికీ సమన్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండి, ప్రజా గళాన్ని వినిపిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో త్వరలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

